

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,18 అక్టోబర్ 2025 8 పేజీలు


# అశ్వ వాహనంపై శ్రీనివాసుడు







- మలయప్ప అలంకరణతో కల్పవృక్ష వాహన సేవ
- వైభవంగా జరుగుతున్న వెంకన్న బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ హరీష్ మాధుర్, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతలక్ష్మి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలవాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో13వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి 8వ రోజు శుక్రవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ,నదీ జలాల సంగ్రహణ,ఆండాల అమ్మవారికి కుంకుమార్చన తదితర కార్యక్రమాలను పండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలోఅర్చకులు అత్యంత కడు రమణీయంగా జరిపించారు.దీంతో పరిసరాలన్నీ గోవిందనామస్మరణతో ప్రతిధ్వనించాయి. రాత్రి మలయప్ప స్వామి కల్కి అవతారంలో అశ్వవాహనంపై మాడవీధుల్లో విహరిస్తూ అభయప్రదానంచేశారు. ముందుగా చూర్ణోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు కన్నుల పండువుగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో పండుగవాతావరణం నెలకొంది. ఆనందోత్సవాలతో ఒకరిపైఒకరు బుక్కాలు చల్లుకున్నారు.బ్రహ్మోత్సవాల్లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పాల్గొని స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, బీసీ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతలక్ష్మి దంపతులు స్వామి వారిని దర్శించుకుని కార్యక్రమాలను తిలకించారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతంపలికిస్వామివారిచిత్రపటం అందించారు .ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, పంచామృత మండపారాధన, శోభాయాత్రగా గోదావరీ నదీ జలసంగ్రహణ, మహాస్నపనము, లక్షకుంకుమార్చన, ప్రధాన హెూమములు,దిగ్దేవతా బలిహరణ,నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ,ఉదయం స్వామివారు ఉభయ దేవేరులతో కల్పవృక్ష వాహనసేవ, సాయంత్రం స్వస్తి వచనము, ప్రధాన హెూమములు, శ్రీ మహాలక్ష్మి మంత్ర పూర్వక మహాలక్ష్మి హెూమము, దిగ్దేవతా బలిహరణ,నీరాజన మంత్రపుష్పములు,తీర్థప్రసాద వితరణ, చూర్ణోత్సవము,రాత్రి కల్కి అలంకరణలో అశ్వ వాహన సేవ తదితర కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారికి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సత్య శ్రావణి దంపతులు; ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు, కనకదుర్గాదేవి దంపతులు పట్టు వస్త్రాలు అందించారు.

### ప్రజా దర్బార్ వేదికగా

# సమస్యల పరిష్కారం

- 42 దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ప్రజాదర్బార్‌లో భాగంగా తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి 52 పిర్యాదులు, వినతులను స్వీకరించారు. పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.

- తరువాయి 2లో..

### మంత్రి కందులను మర్యాదపూర్వకంగా

# కలిసిన కమీషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ని రాజమహేంద్రవరం నూతన మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనామర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ అభివృద్ధిపై అనేక సూచనలు చేశారు. నగరానికి మరింత సమర్థవంతమైన, ప్రజావ్యవహారానికి అనుగుణమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా

- తరువాయి 2లో..

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో

# పేద వర్గాలకు మేలు





### - ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** భారతదేశంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు భారీగా వివిధ వస్తువులపై పన్నులు తగ్గించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో ఏడుమండలాల మహిళాసంఘాల సభ్యులు, వర్తక సంఘాల ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వివిధ శాఖల అధికారులు సిబ్బందితో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై నిర్వహించిన కార్యక్రమానికి రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ భారతదేశంలో పేద,బడుగువర్గాలు వివిధరకాల వస్తువులు కొనుగోలు చేసిన వారికి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రతిరోజు నిత్యవసరాల వస్తువులు ఉపయోగిస్తున్న సామాన్య ప్రజలకు 0శాతంనుండి 5శాతంవరకు నిత్యావసర వస్తువులపై పన్నులు చాలావరకు తగ్గించడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్‌పై ఏజెన్సీ మండలాల పరిధిలోని

- తరువాయి 2లో..

# ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం

- గతేడాది కన్నా 50 లక్షల మెట్రిక్ టన్నుల అధిక ధాన్యాన్ని సేకరించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- తక్షణమే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధం.. అవసరమైతే 5.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం
- ధాన్యం మద్దతు ధర రూ.69 లు అధికంగా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం
- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు
- రైతుల నుండి సేకరించిన ధాన్యం డబ్బులను 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది
- కౌలురైతులకు ఈఏడాది ప్రత్యేకంగా కార్డులు అందిస్తాం
- డి.ముప్పవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** ధాన్యం సేకరణకు సూక్ష్మ ప్రణాళిక సిద్ధం చేశామని, గతేడాది కన్నా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా సేకరించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రూరల్ మండలంలోని డి.ముప్పవరం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం జల్లెడ, ధాన్యం నాణ్యత, గోనె సంచులు, తేమ శాతం కొలిచే యంత్రాన్ని, డిజిటల్ వెయింగ్ స్కేల్ (తూనిక యంత్రాలు)ను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. సంబంధిత పరికరాలు పనిచేసే విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రైతులకు తెలిసేలా ప్రతిరోజు నోటీసు బోర్డులో నమోదైన రైతుల సంఖ్య,

- తరువాయి 2లో..

# ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం

మొదటిపేజీ తరువాయి

మొత్తం రైతుల సంఖ్య, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, మొత్తం ధాన్యం కొనుగోళ్లు తదితర అంశాలను పొందుపరచాలని అధికారులకు సూచించారు. తక్షణమే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో మాట్లాడి 5.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే వారి ఖాతాకు నగదు జమ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ఆ కార్యక్రమాన్ని తూ.చా తప్పకుండా అమలు చేస్తామని భరోసానిచ్చారు. పండించిన పంటకు రూ.69 అధికంగా మద్దతు ధరను అందించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు, గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల్లో ధాన్యం ఎక్కువగా పండించే నియోజకవర్గం నిడదవోలు అన్నారు. ఈ క్రమంలో తాను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తో ప్రత్యేకంగా చర్చించి నిడదవోలు నియోజకవర్గంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంచాలని కోరగా వెంటనే ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచి రైతులకు సంతృప్తికర సహకారాన్ని అందించారని గుర్తుచేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని, ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు డబ్బుల చెల్లింపు విషయంలో అన్నదాతలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతన్నకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయమని హామీ ఇచ్చారు.

రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని తెలుపుతూ ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతులు బాగుండాలని ఆలోచించే ప్రభుత్వమని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ను రూ.4000 కు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను రూ.2000 నుండి రూ.3000 పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంటే కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన సాహసోపేతమైన హామీని నెరవేర్చిందని గుర్తుచేశారు. కొత్తగా పెన్షన్లు ఇచ్చే అంశంపై చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే స్పౌజ్ పెన్షన్లు అందించిన విషయాన్ని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజనల క్రింద తొలి విడతగా రూ.7000 జమ చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, తల్లికి వందనం క్రింద కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంతమందికి రూ.15,000 ఆర్థికసాయం అందించామన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. యూరియా అధికంగా వినియోగించడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని, దిగుబడి తగ్గుతుందన్న విషయాన్ని రైతులు గ్రహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా దిగుబడి పెరుగుతుందని, ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుందని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘస్వరూప్ , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రెసిడెంట్ పిక్కి నాగేంద్ర, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణ, సొసైటీ చైర్మన్, అధ్యక్షులు, సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** అక్టోబర్ 18 వ తేది శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 04:00 గంటల వరకు 11 కెవి కాకరపర్రు ఫీడర్ల పై ఆర్ డిఎస్ పనులలో భాగంగా 24 గంటల విద్యుత్ సరఫరా నిమిత్తం 33/11 కె.వి పెరవలి సబ్‌స్టేషన్ పరిధిలో గల సీతారాంపురం ,కాకరపర్రు గ్రామములకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును.వ్యవసాయ విద్యుత్ యధావిధిగా కొనసాగించ బడును. కావున గృహ విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎన్. నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఆపరేషన్ వారు కోరారు.

# అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాలు మేరకు డి.ఎస్.పి సుంకర మురళీమోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ ఎస్సై రాము, అమలాపురం క్రైమ్ సీఐ గజేంద్ర కుమార్ సిబ్బందితో శుక్రవారం ఆత్రేయపురం మండలం, బొబ్బర్లంక గ్రామ శివారు పిచ్చుకలంక ఆంజనేయస్వామి గుడి సమీపంలో కాంతారావు, వేముల వెంకటేష్ లను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్.185/2025 అండర్ సెక్షన్ 331(4),305(ఎ) బిఎన్ఎస్ కేసులో నమోదు చేశారు. ముద్దాయి సప్ప కాంతారావు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా పవేలూరుపాడు మండలం కమ్మరిగూడెం కాగా రెండవ ముద్దాయి వేముల వెంకటేష్, రామవద్దేల కాలనీ, ధవళేశ్వరం, రాజమండ్రి రూరల్‌కు చెందినవారు. ఈ నెల 9న రాత్రి సమయంలో ఆత్రేయపురం మండలంలోని పేరవరం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి గుడిలోకి ప్రవేశించి స్వామి వారి విగ్రహానికి ఉన్న వెండి కిరీటం అభయ హస్తాలు సంకుచక్రాలు, శఠగోపం, రోల్డ్‌గోల్డ్ హారం అన్ని కూడా దొంగిలించి పరారయ్యారు. శుక్రవారం ఉదయం దొంగతనం ముద్దాయిల గురించి తగు నమ్మకమైన సమాచారం వుండగా పిచ్చుకలంక వద్ద పోలీస్‌లను చూసి ముద్దాయిలు పారిపోతుండగా ఎస్ఐ వారి సిబ్బంది సహాయంతో పట్టుకుని వారిని వారి వద్దనుండి వెండి కిరిటము, రోల్డ్‌గోల్డ్ హారం స్వాధీనపర్చుకొని నిందితులను అరెస్ట్ చేశారు. వీరిపై నకిరేకల్, జనగాం, అశ్వరావుపేట ప్రాంతాలలో దేవాలయాల్లో హుండీల చోరీకి పాల్పడినట్లు కేసులు నమోదు అయిఉన్నాయి. ఆత్రేయపురం మండలంలో మరికొన్ని దేవాలయాల్లో జరిగిన హుండీల దొంగతనంపై నిందితులను విచారించి కొత్తపేట కోర్టుకు హాజరు పరచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో మరియొక ముద్దాయి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# ఉద్యోగ ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** యర్రవరం గ్రామానికి చెందిన షేక్ శ్రీనివాసరావు ప్రత్తిపాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో విధులు నిర్వర్తించేవాడు, అనారోగ్య రీత్యా 2022 వ సంవత్సరంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు. శ్రీనివాసరావు భార్య షేక్ నాగూర్ బీబీ తను ఇద్దరు పిల్లలతో జీవనం కష్టతరమైంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనలతో గ్రామ నాయకులు పలుమార్లు సంబంధిత శాఖ అధికారులతో చర్చించి మహిళలకు అదే శాఖలో నియమించే దిశగా పనిచేశారు. శుక్రవారం ప్రత్తిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు విధులకు హాజరయ్యే విధంగా అనుమతి పత్రాని అందించారు. ఈ నియామక పత్రాన్ని గ్రామ టిడిపి నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతుల మీదుగా నాగూర్ బిబికి అందించారు. తన కుటుంబాన్ని పోషించుకునే దిశగా పనిచేసి సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే సత్య ప్రభకు గ్రామ నాయకులకు నాగూర్ బీబీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బద్ది మణిరామారావు, ఖాదీ చిన్న పరిశ్రమల డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు, ఏలేశ్వరం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, బదిరెడ్డి గోపి, ఇళ్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయము సందర్శించిన డిప్యూటీ కలెక్టర్

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనము చేసిన డిప్యూటీ కలెక్టర్ బృందం**

**విద్యార్థినిలకు కల్పిస్తున్న వసతులపై సంతృప్తి వ్యక్తం**



**శంఖవరం,అక్టోబర్ 17(మేజర్ న్యూస్):** మండల కేంద్రమైన శంఖవరం లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం మరియు వసతి గృహం ను శుక్రవారం డిప్యూటీ కలెక్టర్ ఏ.శ్రీనివాసరావు మరియు వారి బృందం కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు సందర్శించడం జరిగింది...దీనిలో భాగంగా హాస్టల్ రూమ్స్, వాష్‌రూమ్స్, డార్మిటోరీస్, సిక్ రూమ్, ఆర్ ఓ ప్లాంట్, కిచెన్ షెడ్ మరియు డైనింగ్ రూమ్ సందర్శించారు,పాఠశాల, హాస్టల్ పరిసరాలు మెడిసిన్స్ మరియు వాటి ఎక్స్‌పీరి డేట్ చెక్ చేశారు... విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని తరగతులకు వెళ్లి విద్యార్థులకు రాబోయే పరీక్షలలో మంచి ఫలితాలు రావాలని తెలియచేశారు. స్టోర్ రూంలో సరుకుల నాణ్యత, ఎక్స్‌పీరి డేట్స్, స్టోర్ రూమ్ నిర్వాహన విధానాన్ని చూసి సంతృప్తి చెందారు. విద్యాలయంకి కావాల్సిన రిక్విరెమెంట్స్ ప్రిన్సిపాల్ బి. బాలా మణి కుమారి ని అడిగి నోట్ చేసుకున్నారు... టీచర్స్ మరియు విద్యార్థులు అటెండెన్స్ చెక్ చేశారు... అన్ని అంశాల పట్ల సంతృప్తి చెందారు. అనంతరం స్థానికంగా ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ను డిప్యూటీ కలెక్టర్ బృందం పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమములో శంఖవరం తహసీల్దార్ ఏ తాతారావు,డిప్యూటీ ఎంపీడీఓ వై.నాగలక్ష్మి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, బి.వి మారుతీ టీం మెంబెర్స్ గా విద్యాలయానికి విచ్చేశారు.

## ప్రజా దర్బార్ వేదికగా సమస్యల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదుల అంశంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పరిష్కారానికి వెనువెంటనే కృషి చేయాలని ఆయన సూచించారు. గత 42 దఫాలుగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అనేకం పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు.

## మంత్రి కందులను మర్యాదపూర్వకంగా కలిసిన కమీషనర్ రాహుల్ మీనా

మొదటిపేజీ తరువాయి

సూచించారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనాకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్ , కొత్త బాధ్యతలలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇతర మున్సిపల్ మరియు జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో పేద వర్గాలకు మేలు

మొదటిపేజీ తరువాయి

గ్రామాలలో ప్రజలకుఅవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.సూపర్ జీఎస్టీ,సూపర్ సేవింగ్స్ ద్వారా ట్రాక్టర్లు,కార్లు,రెండుచక్రాల వాహనా లు, అదేవిధంగా ఎలక్ట్రానిక్ పరికరాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా రేట్లు తగ్గించడం జరిగింద న్నారు. ఏజెన్సీలో మహిళా తల్లులు వారి ఇంటికి కావలసిన వివిధరకాల ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగో లు చేసేవారికి ఇకనుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీగారేట్లు తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ముందుగారాజమండ్రి వాస్తవ్యులు విభూతి లోవరాజు,వి.రాంప్రసాద్, వి.రఘురాం బుర్రకథ కార్యక్రమం ద్వారాప్రజలకు జీఎస్టీపై అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రామమోహన్ రావు, ఎంపీడీవో వై.రాజబాబు, ఏవో పి.జయంతి, డిప్యూటీ తహసిల్దార్ స్వామి, అన్ని మండలాల మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, వర్తక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వసతిగృహాల్లో మౌలిక సదుపాయాల పరిశీలనకు కలెక్టర్ చర్యలు





**– 29 వసతిగృహాల స్థితిగతులపై ప్రత్యేక బృందం పరిశీలన ప్రారంభం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ నగర పరిధిలో ఉన్న 29 వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో వసతిగృహాల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు అధికారుల బృందాన్ని నియమించారు. కాకినాడ కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనర్ కె.టి. సుధాకర్‌ను ప్రత్యేక అధికారిగా నియమించి, వారి పర్యవేక్షణలో బృందం వసతిగృహాల స్థితిగతులను అధ్యయనం చేయడం మొదలుపెట్టింది. శుక్రవారం మధ్యాహ్నం సాంబమూర్తి నగరంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ప్రత్యేక అధికారి కె.టి. సుధాకర్, అర్బన్ తహశీల్దార్ జితేంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, వాటర్ వర్క్స్ డి.ఇ. డి.లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు కలిసి సందర్శించారు. వంటగది, స్టోర్ రూం, బాత్రూములు, ఆవరణ పరిశుభ్రత తదితర అంశాలను వారు పరిశీలించారు.

పాఠశాల ప్రిన్సిపల్ సత్యవతి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫ్యాన్స్, ట్యూబ్‌లైట్స్, శ్లాబ్ లీకేజీ వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి సహపంథి భోజనం చేసి, వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కె.టి.సుధాకర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఆదేశాల మేరకు వసతిగృహాల పరిస్థితులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం సందర్శన కూడా అదే కార్యక్రమంలో భాగమని ఆయన తెలిపారు. ఈ సందర్శనలో వైద్యులు డా. చోడిపల్లి అవినాష్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# నిందుతుడిని కఠినంగా శిక్షించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లకారపు చంద్రశేఖర్, మండల యువసేన అధ్యక్షుడు లంకా ప్రేమ్ కుమార్ తదితరుల ఆద్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద దాడిని నిరసిస్తూ దోషి రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ డిప్యూటి తహశీల్దారు రాపాక శ్రీరామచ ంద్రమూర్తి, ఆర్ఐ భాను లకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిన్ బిఆర్ గవాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడడం అనాగరికమని, ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోసిపోమిరాబి మాదిగ, ముప్పిడి రాజు రాచర్ల అరుణ్ కుమార్, పోసిపోయిన రాజు, యార్లగడ్డ ఏలియ్, కాకిలేటి శ్రీను, దిరిసిన ఆంజనేయులు, వేమగిరి శేషు, యార్గగడ్డ కిరణ్, సిరిపెల్ల బాబి, యార్గగడ్డ ప్రవీణ్, దిగుమర్తి ధనుష్, కౌలురి కళ్యాణ్ పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయుల పాలన స్వర్ణయుగం

**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయుల పాలన స్వర్ణయుగమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలోని శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయుల 496వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో ప్రజల మన్ననలు పొందిన గొప్ప చక్రవర్తులలో శ్రీకృష్ణదేవరాయులు ఒకరన్నారు. ఆయన పాలనా కాలంలో ప్రజలు సుభిక్షంగా, సుఖసంతోషాలతో జీవించారని వ్యాఖ్యానించారు. ఆయన కాలంలో రత్నాలు, వజ్రాలు బజార్లలో రాశులుగా పోసి అమ్మేవారని చరిత్ర చెబుతుందన్నారు. తెలుగు భాషకు ఆయనచేసిన సేవ చిరస్మరణీయమన్నారు. తన పాలనతో స్వర్ణ యుగాన్ని సృష్టించిన శ్రీకృష్ణదేవరాయులు మనందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రావులపాలెం లో శ్రీ కృష్ణ దేవరాయల కాంస్య విగ్రహం ఏర్పాటు కి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, నందం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం బస్టాండ్ అభివృద్ధికి కృషి

**– వాడపల్లిలో కొత్త బస్టాండ్ నిర్మాణానికి చర్యలు ప్రారంభం**
**– కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం బస్టాండ్ అభివృద్ధి మరియు వాడపల్లి బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన చర్యల పై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆర్టీసీ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాఘవ కుమార్, డిపో మేనేజర్ జి.వి.వి.ఎన్. కుమార్ రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావును మర్యాదపూర్వకంగా కలిశారు. వాడపల్లిలో భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణానికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించాలని అధికారులు ఎమ్మెల్యేను కోరారు.వాడపల్లి బస్టాండ్ నిర్మాణంతో పాటు భక్తుల రాకపోకలకు అదనపు బస్సులు కేటాయి ంచాల్సిందిగా, అలాగే రావులపాలెం బస్టాండ్ ఆధునికీకరణకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో రావులపాలెం బస్టాండ్ ఎస్.ఏం. మైగపుల గురవయ్య పాల్గొన్నారు.

## కొత్తపేట ఎమ్మెల్యే బండారును మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాలివాహన (కుమ్మరి) సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మర్యాద పూర్వకంగా రావులపాలెం క్యాంప్ కార్యాలయం నందు కలిశారు. ఎమ్మెల్యే బండారు ఆయనకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. శాలి వాహన సంఘం అభివృద్ధికి తన సహకారం ఉంటుందని అన్నారు.

## బాలికలను రక్షించుకోవాలి - జిజిహెచ్ సూపరిండెంట్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బాలికల ప్రాధాన్యత గుర్తించి వారిని రక్షించుకోవాలని జిజిహెచ్ సూపరిండెంట్ డా. లావణ్య కుమారి అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో బాలికా సంరక్షణ అంశంపై "బేటీ బచావో–బేటీ పడావో" కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, ప్రసూతి విభాగంలో ఉన్న మహిళలు, సిబ్బందికి ఆడపిల్లల ప్రాధాన్యతపై విస్తృతమైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమైన లింగ సమానత్వం, తగ్గిపోతున్న ఆడపిల్లల నిష్పత్తి, మరియు లింగ ఆధారిత గర్భనిరోధం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా ఆడపిల్లల జనన నిష్పత్తి తగ్గిపోతున్నదనే విషయం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతి ఆడపిల్ల పుట్టుకను సంతోషంగా స్వాగతించి, ఆమెకు సమాన హక్కులు, గౌరవం, విద్యా అవకాశాలు ఇవ్వడం మనందరి బాధ్యతని, సమాజ అభివృద్ధి మహిళా సాధికారత ద్వారానే సాధ్యమవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎంవో డా.మెహర్ కుమార్, గైనకాలజీ విభాగాధిపతి డా.అనురాగమయి, నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్–1కల్పనా మౌళి మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే చర్యలు

– సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** దీపావళి పండుగ సందర్భంగా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు జరిగితే, బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ హెచ్చరించారు. ప్రజల భద్రత, అగ్ని ప్రమాదాల నివారణతో దీపావళి పండుగ ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

రంపచోడవరం, చిం తూరు డివిజన్లకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీ ఓలు, ఎస్.ఐలు, ఫైర్ ఆఫీసర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీపావళి పండుగ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అధికారుల బాధ్యతలపై సబ్ కలెక్టర్ కట్టుదిట్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 20వ తేదీ సోమవారం జరగనున్న దీపావళి పండుగకు దీపావళి సామాన్లు అమ్మే యజమానులు ఆయా మండలాల్లోని తాసిల్దార్లు అనుమతులు కొరకు దరఖాస్తు చేసుకో వాలన్నారు. చింతూరు, రంపచోడవరం డివిజన్‌లలో అనుమతులు లేకుండా దీపావళి సామాన్లు అమ్మిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. రంపచోడవరం డివిజన్ పరిధిలో ఏడు మండలాలు, చింతూరు డివిజన్ పరిధిలో నాలుగు మండలాల్లో దీపావళి బాణాసంచా దుకాణా దారులు తప్పకుండా అధికారులు జారీ చేసిన నియమ నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేసారు. దీపావళి బాణాసంచా అమ్మకం దుకాణాలను పాఠశాలలు, ఆసుపత్రులు, పెట్రోల్ బంకులకు దూరంగా తాసిల్దార్లు నిర్దేశించిన బహిరంగ ప్రదేశాలలో మాత్రమే విక్రయించాలని, దుకాణాల మధ్య కనీసం 5 మీటర్లు దూరం పాటించాలని, ఇసుక బక్కెట్స్, ఫైర్ సేఫ్టీ సామాగ్రి , వాటర్ డ్రమ్ములు అందుబాట్లో ఉంచుకోవాలని, వాహనాలు పార్కింగ్‌కు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచనలు చేసారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం దీపావళి సామాన్లు అమ్మే యజమానులు ఆయా మండలాల తాసిల్దార్లకు దరఖాస్తులు సమర్పించాలని, వాటిని పరిశీలించి దీపావళి సామాన్లు అమ్ముకునేందుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతు ందన్నారు.దీపావళి పండుగ అయ్యేవరకు అగ్నిమాపక అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది అలర్ట్‌గా ఉండాల న్నారు. దీపావళి సామాన్లు అమ్మే ప్రాంతాలలో సాధ్యమైనంతవరకు అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

– ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 33/11 కెవి శతాబ్ది పార్క్ వద్ద సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులలో భాగంగా శనివారం ఉదయం 8 గంటల నుండి 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, పెద్దాపురం ఎలక్ట్రికల్ ఇఇ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పట్టణ పరిధిలో పాత పెద్దాపురం, చేపల వీధి, తాడితోట, కుమ్మరి వీధి, నాగేశ్వరరావు వీధి, పాతబస్టాండ్, వర్జులవారి వీధి, మిరపకాయల వీధి, మెయిన్‌రోడ్, ఆర్.బి.పట్నం రోడ్, శివాలయం వీధి, సినిమా సెంటర్, వ్యాపార పుంత, గౌరీకోనేరు, టైలర్స్ కాలని, కొత్తపేట, సత్తిరెడ్డి పేట, బంగారమ్మ గుడి వీధి, వీర్రాజుపేట, పరదేశమ్మ గుడి వీధి, నువ్వులగుంట వీధి, మరిడమ్మ గుడి వీధి, గోలివారి వీధి, అంకయమ్మపేట, సుబ్బయ్యమ్మపేట, శ్రీప్రకాష్‌స్కూల్ రోడ్డు, పాత ఆసుపత్రి వీధి, నవోదయ స్కూల్, రాజీవ్ కాలనీ, వ్యవసాయ బోర్ సర్వీస్‌లు మరియు ఎన్‌టిఆర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగునని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో యువతీ యువకులు అంది వచ్చిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలని రంపచోడవరం అదనపు ఎస్ ఐ డి.భూషణం సూచించారు. రంపచోడవరంలో అంబుజా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించిన 3 నెలలు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు (ఆఫర్ లెటర్లు) సబ్ ఇన్‌స్పెక్టర్ డి.భూషణం చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శిక్షణ ద్వారా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకొని మంచి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని ఆయన అని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో యువతకు మార్గదర్శకంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. రాబోయే బ్యాచ్‌లకు శిక్షణ నిర్వహించి, విజయవంతంగా ఉద్యోగ అవకాశాలు అందిస్తామని సెంటర్ మేనేజర్ శ్రీకాంత్ పేర్కొన్నారు.

# స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేసి వాకర్స్ ప్రాణాలు కాపాడండి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగర నడిబొడ్డున ఉన్న పిఆర్ కాలేజీ దగ్గర స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనదారులు కూడా వేగంగా వెళ్లడం వల్ల వాకర్స్‌కు వచ్చే సీనియర్ సిటిజన్స్ మరియు యువతకు ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్న దృష్ట్యా ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాల్సిందిగా లిటరరీ అసోసియేషన్ కమిటీ కార్యవర్గ సభ్యులు కాకినాడ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధి దంగేటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. నగరపాలక సంస్థ కానీ రహదారి భవనాల శాఖ అధికారులుగానీ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నిత్యము ఉదయం పూట పిఆర్ కాలేజ్ గ్రౌండ్‌కు సుమారు 300 మందికి పైగా వాకింగ్ కోసం వస్తూ ఉంటారని ఆ సమయంలో అత్యంత రద్దీగా ఉన్న ఈ రహదారిపై ఎటువంటి స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో చాలా వేగంగా బస్సులు ఇతర వాహనాలు వెళ్లడంతో పలుమార్లు వాకర్లు ఇబ్బంది పడ్డ సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రమాదాల సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కన్నా ముందుగా జాగ్రత్తలు పై దృష్టి పెట్టితే ప్రమాదాల నివారణకు ఎంతో ఆస్కారం ఉంటుందన్న అభిప్రాయాన్ని దంగేటి ప్రసాద్ వ్యక్తం చేశారు .సంబంధిత అధికారులు ఈ అంశాన్ని స్వయంగా పరిశీలించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ స్పీడ్ బ్రేకర్లు వేయడం ద్వారా కాలేజీ వర్కింగ్ అవర్స్ లో కూడా విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగ ఉంటుందని పిఆర్ కాలేజీ గ్రౌండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మరియు కాళీ, ఆనంద్, వెంకటరావు, కాశి, శ్రీను, సత్యానందం, విజయ, దంగేటి ప్రసాద్ ప్రభుతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై పిఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిందిగా కోరారు. కేవలం వాకర్స్‌కే కాక విద్యార్థులకు కూడా ఈ స్పీడ్ బ్రేకర్లు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.

## ర్యాలీలో బ్రాందీ షాపుకు గ్రామస్తులు తాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని ర్యాలీ గ్రామంలో ఆలయాల సమీపంలో ఏర్పాటుచేసిన మద్యం దుకాణానికి శుక్రవారం గ్రామస్తులు తాళాలు వేశారు. భక్తులకు ఇబ్బంది కలిగించే రీతిలో ఉన్న ఈ షాపును వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ షాపు దగ్గర పలువురు మద్యం సేవించి మహిళా భక్తులు పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఈ షాపు ఈ ప్రదేశంలో ఏర్పాటు చేయవద్దని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగింది, అయినా సరే ఇక్కడ షాపు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగ చేస్తు న్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగజేసుకుని షాపును తొలగించాలని కోరారు.

## ఎమ్మెల్యే నానాజీని మర్యాదపూర్వకంగా కలిసిన కాపు సద్భావన సంఘ పెద్దలు

– ఈ నెల 21 మంగళవారం కాపు కళ్యాణ మండపంలో సర్వసభ్య సమావేశం :చిట్నీడి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాపు కార్తీక మాస వనభోజనాలు ఏర్పాట్లపై సలహా, సూచనల కోసం కాపు సద్భావన సంఘ పెద్దలు రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని సంఘ, అధ్యక్షులు బసవా ప్రభాకర రావు, కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుడారి గుంట ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కార్యవర్గంతో కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఉన్న కాపు ప్రజా ప్రతినిధులు, అధికారులను పిలిచి కార్తీక మాస వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నెల 21 మంగళవారం ఉదయం 10 గంటలకు భవాని నగర్‌లో ఉన్న శుభం కాపు కళ్యాణ మండపం ఆవరణలో ఆంధ్రా కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో జరిగే సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పంతం నానాజీని ఆత్మీయంగా ఆహ్వానించడం జరిగిందని దీనికి ఎమ్మెల్యేనానాజీ తప్పకుండా వస్తాను అని తెలపడం జరిగిందని వారికి మా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు మాధవరావు పట్టాభి రామయ్య, సలాది మూర్తి, వినాయక మాధవరావు, అడపా ప్రకాష్ నాయుడు, సలాది శ్రీనివాస్ బాబు, సంయుక్త కార్యదర్శిలు దామిశెట్టి శ్రీనివాస్, బిందాన సురేష్, దొడ్డిపట్ల అప్పారావు, కొప్పిశెట్టి శ్రీను, కోన ఉమేష్, ఆర్.రాజా, నూకల బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పీజీఆర్ఎస్‌కు 13 అర్జీలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల ప్రకారం శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం జరుగింది. ఈ కార్యక్రమలో హౌసింగ్ పీడీ ఎన్.వి.వి.సత్య నారాయణ.. ఉద్యోగుల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ కార్యక్రమం వివిధ సమస్యలపై 13 అర్జీలు అందాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతు ందన్నారు. జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి నెల 3వ శనివారం ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించడం జరుగు తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రీన్ దీపావళి వేడుకలు

**– కాలుష్య రహిత దీపావళి వేడుకలను జరుపుకుందాం**
**– అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గ్రీన్ దీపావళి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించినట్లు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. దీపావళి ప్రధాన ఉద్దేశాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో గ్రీన్ దీపావళి వేడుకలు నిర్వహించారు. దీపాల రంగవల్లులతో విద్యార్థులు అలరించారు. మట్టి ప్రమిదల తయారీ , చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు వారి ప్రతిభను చాటి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి జరుపుకోవాలని, జీవితాలలో వెలుగులను ఈ దీపావళి నింపాలని శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి వివిధ పోటీలలో విజేతలకు జ్ఞాపికలను మరియు ప్రశంస పత్రాలను అందించారు. ఈ వేడుకలలో వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసి ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వారి ప్రాంతీయ సంప్రదాయ వస్త్రాలంకరణతో అలరించారు. వారి ప్రాంతాలలో దీపావళి వేడుకలను జరుపుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డిఅశ్విని మరియువాలంటీర్లురాహుల్, నాని పాల్గొన్నారు.

## నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు

**– ఆర్డీఓ కె.శ్రీరమణి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయించాలని, అలాగే ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, బాణాసంచా దుకాణదారులను ఆర్డీఓ కె.శ్రీరమణి హెచ్చరించారు. శుక్రవారం ఆర్డీఓ, తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మితో కలసి పెద్దాపురంలో తాత్కాలిక బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసే ప్రదేశాన్ని, పలు తయారీ కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ బాణాసంచా విక్రయించే ప్రతీ దుకాణదారుడు తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్ పొందాలన్నారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని, దుకాణాల వద్ద పనిచేసే కార్మికులకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్‌లు ఉండాలని, నిర్దేశించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు. అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయకూడదని ఆమె హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం శాశ్వత, తాత్కాలిక బాణాసంచా దుకాణాదారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయడంతో పాటు తాత్కాలిక దుకాణాల వద్ద నిరంతర నిఘా ఉంచినట్లు ఆమె తెలిపారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణ దారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాద శర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ తాసిల్దార్‌కు వినతి పత్రం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండిస్తూరాజవొమ్మంగి ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక తాసిల్దార్ కు శుక్రవారంవినతి పత్రం అందజేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అల్ల అల్లూరి జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్) అధ్యక్షుడు మోర్త బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఈ దాడిని ఖండిస్తూప్రతి మండల కార్యాలయంలో తాసిల్దారులకు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులువినతి పత్రాలు అందజేయడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుజ్జి బాబు తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక ఎంఆర్పిఎస్ మండలఅధ్యక్షుడు పెద్దాడ నూకరాజు నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్థానిక తాసిల్దార్ అల్లు సత్యనారాయణకు వినతి పత్రం అందజేసినిరసన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోర్త బుజ్జిబాబు మాట్లాడుతూ ఈ దేశంలో అత్యంత ఉన్నతమైన పదవిలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ దళితుడైన కారణంగా అగ్రకుల అహంకారులు ఆయనపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడి యావత్ భారతదేశానికే సిగ్గుచేటని ఈ కుల వివక్ష కారణంగా దేశ ప్రధాన న్యాయమూర్తి మీదే దాడి జరిగితే ఒక సామాన్య దళితులు పరిస్థితి ఏంటి అని ఇది హేయమైన చర్య అని ఈ ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జస్టిస్ బి ఆర్ గవాయ్ కి జరిగిన అవమానానికి దేశవ్యాప్తంగా ఉన్న దళితులందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాడ నూకరాజు, అయినవిల్లి కొండబాబు, కొత్తల బాబి, ఎమ్మార్పీఎస్ యువత పాల్గొన్నారు .

## పదవ తరగతి ఫలితాలలో వందశాతం రిజల్ట్‌కు కృషి చేయాలి

**– డిఇఓ పిల్లి రమేష్**




**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** రాబోయే పదవతరగతి ఫలితాలలో వందశాతం రిజల్ట్ రావడానికి ఎంఇఓలు, హెచ్‌ఎంలు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ అన్నారు. శుక్రవారం పిఠాపురం పట్టణంలోని స్థానిక బిఎంఆర్ గరల్స్ హైస్కూల్ నందు పెద్దాపురం డివిజన్ పరిధిలోని ఎంఇఓలకు, హెచ్‌ఎంలకు సమీక్ష సమావేశం డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ పి.రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 23 నుండి స్కూల్స్‌లో ఆధార్ సెంటర్‌ల ఏర్పాటుపై, ఎస్‌ఎస్‌సి పిల్లల వివరాలను, ఎస్‌ఎస్‌సి ఎగ్జామ్ ఫీజు, ఎఫ్ ఎ 1 మార్కులు, యుడైస్, తెలుగు, ఇంగ్లీషు చదవడం, రాయడం రాని విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అలాగే గణితంలో చతర్విద ప్రక్రియలు రానివార్కి రెమెడెస్ క్లాస్‌లు పెట్టాలని, ఎఫ్‌ఎ2 వంటివాటిపై డిఇఓ సమీక్ష నిర్వహించారు. అపార్ పెండింగును వెంటనే పూర్తి చేయాలని, పలు అంశాలపై ఎంఇఓలకు, హెచ్‌ఎంలకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిసిఇబి సెక్రటరీ ఎం.వెంకట్రావు, మస్కారరావు, డివిజన్‌లోని ఎంఇఓలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగలపై శిక్షణ తరగతులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** పంట కొత్త ప్రయోగాలపై గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.. మండల వ్యవసాయాధికారి చక్రధర్ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సహాయకులకి, గ్రామ ఉద్యానవన సహాయకులకి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చక్రధర్ మట్లాడుతూ పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా ఎటువంటి తప్పులు లేకుండా చెయ్యాలని వివరించారు. పంట కోత ప్రయోగాల పై వ్యవసాయ శాఖ జి వి ఏ ఆధారపడి ఉందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ గాని , భీమా గాని పంట కోత ప్రయోగాల ఆధారంగానే వస్తాయన్నారు. ఏ ఎస్ ఓ ఎస్.చైతన్య ప్లాట్ ఎంపిక, పంట కోత ప్రయోగాలు ఎలా చేయాలి, యాప్‌ఎలా చెయ్యాలి వంటీ విషయలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

## రాజకీయ పార్టీ నాయకులతో తహశీల్దార్ సమావేశం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** ఓటర్ల నమోదు నిరంతరం కొనసాగిస్తూనే ప్రతి నెల అప్‌డేట్ చేయనున్నట్లు, మార్పులు, చేర్పులు, తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి మరియు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో ఓటర్ల జాబితా, పోలింగ్ బూత్‌ల ఏర్పాటు వంటి వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా కొత్తగా ఓటు హక్కు కోసం ధరఖాస్తులు త్వరలో చేపట్టబోయే స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరి రివిజన్, వంటివాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు మరియు తిరుపతి గ్రామ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, సిపిఎం నాయకులు క్రాంతికుమార్, పలు పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ డిటి లక్ష్మీకుమారి, టిపిఓ చింతా ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మూడవ శుక్రవారం - ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్‌లో మూడవ ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం– జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి ఉద్యోగుల ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించడం ద్వారా సేవా పారదర్శకత, సమర్థత మరియు నైతికత పెంపొందుతుందని జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ తరపున జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి ప్రభుత్వ ఉద్యోగుల ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డీ ఆర్వో టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా అన్ని శాఖల అధికారులతో కలిసి సంబంధిత శాఖల ఉద్యోగుల సమస్యలను పరిశీలించి, త్వరిత పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు రెండు సార్లు ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఫిర్యాదులలో కొన్ని ప్రధాన అంశాలు:
సర్వీస్ సమస్యలు: ప్రొబేషన్ డిక్లరేషన్లు, సీనియారిటీ జాబితాలు, సర్వీస్ రిజిస్టర్ల ధృవీకరణ
ఉద్యోగుల గౌరవ వేతనాలు: దీూా వేతనం, రియింబర్స్‌మెంట్లు, ఇతర సౌకర్యాల కోసం అర్జీలు
ఇతర సమస్యలు: వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉన్న సేవా సంబంధిత ఫిర్యాదులు, పరిగణించాల్సిన ఫైళ్లు పై అర్జీలు స్వీకరించడం జరిగిందనీ డీ ఆర్వో టి. సీతారామ మూర్తి పేర్కొన్నారు.
ఉద్యోగుల గ్రీవెన్స్ పరిష్కారం కోసం సంబంధిత అధికారులు వ్యక్తిగత బాధ్యతతో ఈ ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. గత సమావేశంలో స్వీకరించిన ఫిర్యాదులపై సమీక్ష జరగగా, పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ఇప్పటికే సంబంధిత ఉద్యోగులకు సమాచారం అందించినట్లు, అర్జీలకు సంబంధించి హేతుబద్ధ పరిష్కారం తీసుకోనున్నట్లు తెలిపారు.
ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఎమ్. మాధవరావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బాపిరాజు, ఇతర ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు జిల్లా యంత్రాంగం చూపిన చొరవకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఫిర్యాదుల సమర్థ పరిష్కారం ద్వారా సేవా పారదర్శకత, సమర్థత మరియు ఉద్యోగుల నైతికత పెంపొందుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఏపి ఎన్జీవో, రెవెన్యూ, మరియు ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొని తమ సమస్యలను సమర్పించారు. సమావేశంలో కలెక్టరేట్ ఏ.వి. మహ్మద్ అలీ, జిల్లా ట్రెజరీ అధికారి ఎన్. సత్య నారాయణ, జిల్లా ఎక్సైజ్ అధికారి సీహెచ్. లావణ్య, %=ఉదీ% ఈఈస్ బి.వి. రెడ్డి, డిపివో వి. శాంత మణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, ఎస్.ఎస్.ఏ. పిడి ఎస్. సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా వజ్రపు వీరేశ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులుగా పిఠాపురం అగ్రహారానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు వజ్రపు వీరేష్ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల వీరేష్ సంతోషం వ్యక్తం చేశారు.
వైస్సార్సీపీ పార్టీలో పిఠాపురం నియోజకవర్గంలో మొట్టమొదటిగా జండా కట్టినవాడిలో నేనొకడిగా ఉండి ఆనాటి నుండి పార్టీలో నలుగురు ఉన్నా... 40 మంది ఉన్నా, 400 మంది ఉన్నా, నాలుగు వేల మంది ఉన్నా... పార్టీ కష్టసుఖాల్లోనూ ఎన్నో కేసుల్లోనూ ఉండి ముందుకు నడిచినందుకు నన్ను గుర్తించి కాకినాడ జిల్లా వైస్సార్సీపీ పార్టీ యువజన వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, పిఠాపురం వైఎస్ ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీతా విశ్వనాథ్, పిఠాపురం మున్సిపల్ చైర్మన్ గండేపల్లి సూర్యావతి బాబీ మరియు సహకరించిన పిఠాపురం వైయ స్సార్ పార్టీ పెద్దలకు నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా నియమితులైన వీరేష్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# జీఎస్టీపై క్రీడాకారుల అవగాహన కార్యక్రమం




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ మరియు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశములను పురస్కరించుకొని "జీఎస్టీ సూపర్ సేవింగ్స్ – క్రీడా పరికరాలపై భారీ తగ్గింపు" అనే కాన్సెప్ట్‌తో అవగాహన కార్యక్రమం భాగంగా శుక్రవారం ఎస్.కె.వి.టి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజమహేంద్ర వరంలో క్రీడా పరికరాలు మరియు లేపాక్షి బొమ్మలపై జీఎస్టీ ప్రభావం గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా క్రీడా సాధికారత అధికారి డి ఎమ్ ఎమ్ శేషగిరి తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.డి.ఓ. శేషగిరి మాట్లాడుతూ, "జి.ఎస్.టి. 28% నుండి 12%కి, 12% నుండి 5%కి తగ్గించడం వల్ల క్రీడా పరికరాలు, దుస్తులు, బూట్లు మొదలైనవి తక్కువ ధరలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. క్రీడాకారులు ఈ 'జీఎస్టీ సూపర్ సేవింగ్స్' అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని సూచించారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని ఇతర విద్యాసంస్థల్లో కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ తిరుపాణ్యం మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి శారీరక దారుఢ్యాన్ని పెంచుకునేందుకు ప్రతిరోజూ ఒక గంట వాకింగ్, యోగా లేదా ఏదైనా గేమ్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. జి.ఎస్.టి. తగ్గడంతో క్రీడా సాధనాల కొనుగోలు సులభతరం అవుతున్నందున, ప్రతి విద్యార్థి దీన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. శుక్రవారం ఆనంద్ రీజెన్సీ హోటల్‌లో స్పోర్ట్స్ మరియు లేపాక్షి సంస్థలు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి క్రీడా పరికరాల ప్రదర్శన నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపాణ్యం , వైస్ ప్రిన్సిపాల్, పీడీ కిషోర్ బాబు, అధ్యాపక బృందం, బాస్కెట్ బాల్ కోచ్ మోహనదాస్, యూత్ సర్వీసెస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితాలపై వెన్నుపోటు పొడుస్తున్న చంద్రబాబు

### – మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో చంద్రబాబు అండ్ కంపెనీ ప్రజల జీవితాలపై వెన్నుపోటు పొడిచేందుకు ప్రయత్నాలు చేస్తుందని, వైద్య కళాశాల ప్రైవేటీకరణ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమని, పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ప్రజలకు న్యాయం జరిగేంత వరకు ప్రజల తరపున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని, పొలమూరు గ్రామంలో శ్రీదేవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో అనేకమందిని వెన్నుపోటు పొడిచారని, ఇప్పుడు వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ పేరుతో ప్రజల జీవితాలను వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రజలకు అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ప్రజలకు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంశమని, రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని విరమించుకోవాలని, లేకుంటే ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ప్రజల మేలుకోరేది వైసిపి అని, ప్రజలను వెన్నుపోటు పొడిచేది చంద్రబాబు ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. కూటమి సర్కారు వైఖరికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి నిలదీస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించి వేల కోట్లు రూపాయలు దోచుకోవడానికి చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఈ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేక ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సబ్బెల్ల కృష్ణారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి, సత్తి సూరారెడ్డి, సత్తి వెంకటరెడ్డి, మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు శిక్షణ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకట రాజేష్ ఆధ్వర్యంలో పౌరసరఫరాల సంస్థ కాకినాడ వారి ద్వారా అన్ని గ్రామాల వ్యవసాయ/ఉద్యానవన సహాయకులకు మరియు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది కి ఖరీఫ్ 2025 సీజన్ కు గాను ధాన్యం కొనుగోలు పై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వెంకట రాజేష్ మాట్లాడుతూ ఆరుకారాలు కష్టించి పండించిన పంటను రైతులు దళారులకు అందించి మోసపోకుండా గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దీనిలో భాగంగా మండల పరిధిలోని తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు సంవత్సరం కరీఫ్ సీజనకు గాను ధాన్యం కొనుగోడు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని ఈనెల 20వ తేదీ తర్వాత కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ కె.కుసరాజు, డిప్యూటీ తహశీల్దార్ (పౌరసరఫరాల సంస్థ) జి.రవి, వ్యవసాయ విస్తరణ అధికారి, జి.సత్య , సొసైటీ సీఈఓ యు.విజ యకుమార్ రాజు, పౌరసరఫరాల సంస్థ టెక్నికల్ అసిస్టెంట్లు ఎం.చక్రవర్తి, ఎ.శ్రీనివాస్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ధాన్యం కొనుగోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**– రూ.27 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనలకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డిఈ శ్రీకాంత్, కూటమి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక 4, 28 వార్డుల్లో రూ.27 లక్షల రూపాయలతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు అధికారులతో కలిసి అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక 4 వార్డులో అసంపూర్తిగా ఉన్న డ్రైన్ నిర్మాణం కోసం రూ.20 లక్షలు, 28వ వార్డులోని శ్యామల సూపర్ మార్కెట్ దగ్గర రూ.7 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు, గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి పనులు శరవేగంతో జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్రకార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ రామచ ంద్రపురం నియోజవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధులు మంజూరుకు కృషి చేస్తూ అభివృద్ధి, సంక్షేమ సమపాళ్లలో చేపట్టారని ప్రస్తుతించారు. గడచిన 15 నెలల కాలంలో నియోజవర్గ పరిధిలో సుమారు రూ.140 కోట్లుతో అభివృద్ధికి చేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. ఈ కార్యక్ర్మంలో 4, 28 డివిజన్ కౌన్సిలర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కంచుమర్తి బాబురావు, కవల నానాజీ, దాసు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ మామోగ్రఫీ డే




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాయి భార్గవ స్కానింగ్ సెంటర్‌లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ మామోగ్రఫీ డే సందర్భంగా మహిళలకు డాక్టర్ భాస్కర్ చే రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ ముందస్తు గుర్తింపులో మామోగ్రఫీ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి అంకితం చేయబడిన రోజు అని, ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో వచ్చే మూడవ శుక్రవారం నాడు దీనిని పాటిస్తారని, అక్టోబర్‌ను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకుంటారని తెలిపారు.

డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ మామోగ్రఫీ అనేది రొమ్ము యొక్క ఎక్స్-రే పరీక్ష అని, రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి ఇది అత్యంత ప్రభావవంతమైన సాధనమని, ఈ పరీక్ష ద్వారా, రొమ్ములో వచ్చే చిన్న గడ్డలు లేదా అసాధారణ మార్పులను లక్షణాలు కనిపించకముందే గుర్తించవచ్చని, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే, చికిత్స సులభం అవుతుంది మరియు పూర్తిగా నయమయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయని, మామోగ్రఫీ ద్వారా క్యాన్సర్‌ను త్వరగా గుర్తించడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలు ప్రతి సంవత్సరం మామోగ్రామ్ తప్పనిసరిగా చేయించుకోవాలని, 55 మరియు అంతకంటే ఎక్కువ వయస్సు మహిళలు,ప్రతి సంవత్సరం లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి చేయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు, భాను, మహిళలు పాల్గొన్నారు.

# సాక్షిపై దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టుల ధర్నా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ సాక్షి ప్రధాన కార్యాలయంపైన, నెల్లూరు లోనూ జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ కాకినాడ నగర జర్నలిస్టులు శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సాక్షిపై జరిగిన దాడులపై పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యం ఏరులై పారుతోందని సాక్షి పేపరులో వచ్చిన వార్త పట్ల ప్రభుత్వం ఆగ్రహంతో ఇటువంటి దాడులు చేయిస్తుందని నగర జర్నలిస్టులు దుయ్యబట్టారు. ఇటువంటి వార్తలు వచ్చినప్పుడు ప్రభుత్వం తమ నిజాయితీని కాపాడుకునే విధంగా ప్రయత్నాలు చేయాలే గానీ ఈ దాడుల వల్ల ప్రజలలో కూటమి ప్రభుత్వం మరింత చులకన అయిపోతుందని వారు తెలిపారు. భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అన్ని రంగాల వారు గౌరవించాలనిఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు కాపాడాలని ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షికి చెందినవారితో పాటు నగర జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధిలో జాయింట్ కలెక్టర్ నిశాంతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పాల్గొనిస్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు అందజేశారు. ఆమెకు ఆలయ డిప్యూటీ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం అందజేశారు.

# మీడియాపై దాడికి వ్యతిరేకంగా జర్నలిస్టుల ధర్నా



**యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ :** సాక్షి ప్రధాన కార్యాలయం హైదరాబాదులోనూ, నెల్లూరులోనూ జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ కొత్తపల్లి మండల విలేఖరులు శుక్రవారం ఉదయం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. మండల విలేఖరులు ఎం.వీ.వీ.రమణ (సాక్షి) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం ఎరులే పారుతోందని సాక్షిలో వచ్చిన వార్త పట్ల కక్ష సాధింపు చర్యలలో భాగంగా దాడులు చేయడం అసమర్థతతనానికి నిదర్శనం, ఇటువంటి వార్తలు వచ్చినప్పుడు తమ నిజాయితీని కాపాడుకునే విధంగా ప్రయత్నాలు చేయాల తప్ప ఇటువంటి దాడుల వల్ల ప్రజలలో చులకన అవడమే.భారత రాజ్యాంగంలో నాలుగవ స్తంభమైన మీడియాను అన్ని రంగాల వారు గౌరవించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కులు కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విలేఖరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ నల్లజెండాలతో నిరసన

**– ఆర్ఐకి వినతిపత్రం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకినాడ జిల్లా ఇంచార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, కాకినాడ జిల్లా కో ఇంచార్జ్ పసుపులేటి చిన్న బాబు మాదిగ సూచన మేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ కాకినాడ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద నల్ల జెండాలతో నిరసన తెలియజేసి ఆర్ఐకి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్ట్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజె గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై కేసు నమోదు చేసి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ అతను కాలు బూటుతో చేసిన దాడిని భారత రాజ్యాంగంపై మరియు భారతదేశంలో ఉన్న దళితులందరి ఆత్మగౌరవంపై చేసిన దాడిలా పరిగణనలోకి తీసుకుని ఈ దాడి వెనుక ఎంత పెద్ద శక్తులు ఉన్న సమగ్ర విచారణ జరిపి వారిని మరియు దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. పలివెల నవీన్ మాదిగ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన ఛలో అమరావతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు మిరియాల వీరబాబు మాదిగ, ఎంఎస్‌పి కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ తాతపూడి దివాకర్ మాదిగ, మోటుకూరి వరలక్ష్మి మాదిగ, తుమ్మలపల్లి చిన్న మాదిగ, నరుకుర్తి రాజు మాదిగ, మిరియాల కుమార్ మాదిగ, పువ్వల భాస్కర మాదిగ, కొముకూరి నాగేశ్వరరావు మాదిగ, రెల్లి కుల రాష్ట్ర నాయకులు గబ్బర్, నరుకుత్తి ఫకీర్ మాదిగ, దూలపల్లి కృష్ణ మాదిగ, పువ్వల కనకరాజు మాదిగ, మడికి భాను ప్రకాష్ మాదిగ, నేకూరి ఆనంద్ మాదిగ, మందపల్లి బుజ్జి మాదిగ, ఎం.వీరబాబు మాదిగ, అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ రాజేశ్వరరావుకు పదోన్నతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం తాసిల్దారుగా పనిచేస్తున్న టి.రాజేశ్వర రావుకు పదోన్నతి లభించింది. ఆయనను డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తాసిల్దార్‌గా పనిచేస్తున్న సమయంలో ఇతర శాఖల అధికారులు, నాయకులు, తోటి సిబ్బంది అన్ని విధాల సహకరించారన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు సిబ్బంది పూలమాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈయన పదోన్నతిపై నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.